విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

For e-Paper (Scan Now)
https://www.teenmaarepaper.com/

ములుగు | సంపుటి : 02 | సంచిక : 131 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 19 జులై 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## బీర్లకోసం కత్తులతో దాడి

### స్థానికంగా కలకలం రేపిన హత్య


**హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మరో దారుణం చోటు చేసుకుంది. బీర్లు ఇవ్వలేదని సాయి వరప్రసాద్ అనే వ్యక్తిని నలుగురు యువకులు కత్తితో పొడిచి హత్య చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. రంగారెడ్డి జిల్లా మీర్ పేటకు చెందిన సాయివరప్రసాద్ కొన్ని బీర్లు తీసుకొని జిల్లెల్లగూడకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కొంతమంది యువకులు సాయిని అడ్డుకున్నారు.

మిగతా 2లో..

## తెలంగాణలో కుండపోత వర్షం



వివరాలు 2లో..




- రాగాల 5 రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు
- హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అల్పపీడనం కారణంగా ఉపరితల ఆవర్తన ద్రోణి ఏర్పడడంతో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. - తీన్మార్ న్యూస్, తెలంగాణ బ్యూరో

ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు జారీ చేయనున్న

## డిజిటల్ కార్డులు

రాష్ట్రంలో ఉన్న 3 డయాలసిస్ కేంద్రాలను కొత్త 103కు పెంపు

వెల్లడించిన వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు



2లో..



2లో..

కాకతీయ యూనివర్సిటీకి A+ గ్రేడింగ్

## వీసికి విద్యాశాఖ అభినందనలు




2లో..

కరీంనగర్ హరితహారానికి

## సర్వం సిద్ధం




2లో..

## రేవంత్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడు..?

కాంగ్రెస్‌ను బొందపెడితేనే రైతాంగం బాగుపడుతుంది

ఆరోపణలు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



2లో..

నేటి నుండి ప్రారంభించనున్న

## రైతు భరోసా యాత్ర

32 జిల్లాల్లో రైతాంగ సమస్యలే ఎజెండాగా యాత్ర

**హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలోని రైతుల పక్షాన భరోసా యాత్ర చేపట్టాలని టీపీసీసీ కిసాన్ సెల్ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో రైతాంగ సమస్యలే ఎజెండాగా ఈనెల 19 నుంచి యాత్రను ప్రారంభించనుంది. ఆదిలాబాద్ లో ప్రారంభం కానున్న ఈ యాత్ర ఆగస్టు 2న నిజామాబాద్లో ముగియనుంది. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాట కార్యాచరణను రూపొందించటంతో పాటు ఆయా జిల్లాల రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే

మిగతా 2లో..



2లో

లక్ష రూపాయల రుణమాఫీపై

## కేసీఆర్ కీలక ప్రకటన

ఇప్పటివరకు 5,42,635 మంది రైతుల రుణాలు మాఫీ



2లో

## భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షం

కాళేశ్వరం గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం



2లో

## గ్రామ కంఠం భూమిలో వెలిసిన ఎర్ర జెండాలు

నిరుపేదలకు పంపిణీ చేయాలని అధికారులకు వినతి

# తెలంగాణలో కుండ పోత వర్షం



- రాగాల 5 రోజుల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు
- హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ

**తెలంగాణ బ్యూరో, జులై 18 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అల్పపీడనం కారణంగా ఉపరితల ఆవర్తన ద్రోణి ఏర్పడడంతో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అల్పపీడనం కారణంగా ఉపరితల ఆవర్తన ద్రోణి ఏర్పడడంతో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. మంగళవారం నుంచి బుధవారం వరకు ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ చేసింది వాతావరణ శాఖ. ఇక ఆదిలాబాద్, కుమ్రంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి మెదక్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆసిఫాబాద్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఆసిఫాబాద్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది.

## లక్ష రూపాయల రుణమాఫీపై కేసిఆర్ కీలక ప్రకటన

### ఇప్పటివరకు 5,42,635 మంది రైతుల రుణాలు మాఫీ

**హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్):** తెలంగాణలో రుణమాఫీ ఎప్పుడు చేస్తారని ఎదురుచూస్తున్న తెలంగాణ రైతన్నకు సీఎం కేసీఆర్ శుభవార్త చెప్పారు. లక్ష రూపాయల రుణమాఫీ పై తాజాగా కీలక ప్రకటన చేసింది కేసీఆర్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018లో ప్రకటించిన రూ. లక్ష రుణమాఫీ పథకాన్ని అర్హులైన రైతులందరికీ అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు రఘునందన్ రావు తెలిపారు. రైతుబంధు నిధులను వారి రుణ ఖాతాల్లో జమ చేయొద్దని అన్ని బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చామని అన్నారు. ఇప్పటివరకు 5,42,635 మంది రైతుల రుణాలను మాఫీ చేశాం. మిగిలిన వారి కోసం 2023-24 బడ్జెట్లో రూ. 6,325 కోట్లు కేటాయిస్తున్నాం అని తెలిపారు.

## భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షం

**భూపాలపల్లి, జులై 18 (తీన్మార్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. గత కొద్ది రోజులుగా పంటలు వేసి వరుణుడి రాక కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వర్షం ఊపిరి పోయడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జయశంకర్ జిల్లాలో 503.8 మిమి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. జిల్లాలోని మహదేవపూర్ మండలంలో 18.6 మిమి, పలిమేల 21.8 మిమి, మహా ముత్తారం 50.4 మిమి, కాటారం 38.8 మిమి, మలహర్ రావు 35మిమి, చిట్యాల 64.8మిమి, టేకుమట్ల 57మిమి, మొగుళ్లపల్లి 55.6మిమి, అత్యధికంగా రేగొండలో 73.మిమి నమోదు కాగా గణపురం 41.మిమి, భూపాలపల్లిలో 47మిమిగా నమోదు అయింది. కాళేశ్వరం గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గోదావరి నీటి మట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. మహారాష్ట్ర, తెలంగాణ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత, గోదావరిలోకి భారీగా నీరు వచ్చి చేరుతుండడంతో కాళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతుంది. మంగళవారం కాళేశ్వరం పుష్కర ఘాట్ మెట్ల వద్ద 7.520 మీటర్ల ఎత్తుకు గోదావరి నీటి మట్టం చేరుకుంది. ఎగువ నుండి అన్నారం సరస్వతి బ్యారేజ్ కి 7,590 క్యూసెక్కుల వరద ప్రవాహం రావడంతో అన్నారం బ్యారేజ్ లో 8.08 టీఎంసీల నీటి నిల్వ చేరింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు వరద తాకిడి పెరగడంతో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 35 గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదులుతున్నారు. ఇన్ ఫ్లో 1,62,820 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 2,10,830 క్యూసెక్ లుగా వుంది. బ్యారేజీ సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా ప్రస్తుతం 10.330టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## గ్రామ కంఠం భూమిలో వెలిసిన ఎర్ర జెండాలు

**సూర్యాపేట, జులై 18 (తీన్మార్ న్యూస్):** జిల్లాలోని చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెంలో 1.25 ఎకరాల గ్రామ కంఠం భూమి ఉంది. దానిని ఇటీవల కొందరు స్థానిక ప్రజా ప్రతినిధులు ఇతరులకు అమ్మేందుకు రంగం సిద్ధం చేశారు. కొనుగోలుదారుల నుంచి బయానా కూడా తీసుకున్నారు. విషయం తెలిసిన స్థానిక సీపీఐ నాయకులు ఈ అక్రమాన్ని మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూమిని గ్రామంలోని  కోరారు. రెవెన్యూ వారు ఆ భూమి తమ పరిధిలోకి రాదని, గ్రామపంచాయతీలో పరిష్కరించుకోవాలని సూచించారు. దీంతో మంగళవారం ఉదయం సీపీఐ ఆధ్వర్యంలో పలువురు పేదలు గ్రామకంఠం భూమిలో ఎర్రజెండాలు పాతి భూమిని తమకే పంచాలని నినదించారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా భూమి పూర్వపరాలు పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెమిడాల రాజు, గ్రామ శాఖ కార్యదర్శి కంపాటి వెంకటయ్య, బేతవోలు కార్యదర్శి పొరండ్ల మట్టయ్య, రామిశెట్టి కోటయ్య, షేక్ జావెద్, మోదుగు వెంకటరెడ్డి, రణబోతు అంజిరెడ్డి, డి.పుల్లమ్మ, జనార్ధన్ రెడ్డి, లక్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీకి A+ గ్రేడింగ్

### వీసికి విద్యాశాఖ అభినందనలు

**హన్మకొండ, జులై 18 (తీన్మార్ న్యూస్):** బెంగళూర్ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిషన్ కౌన్సిల్ (నాక్) కాకతీయ విశ్వవిద్యాలయముకు A+ గ్రేడింగ్ ప్రకటించిన నైపథ్యంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మంగళవారం హైదరాబాద్ లో విద్యా శాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంను అందచేసారు. అనంతరం ఆచార్య రమేష్ విద్యా శాఖా కార్యదర్శి వాకాటి కరుణ, కమీషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్ ను కుడా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసారు. ఈ సందర్భంగా ఆచార్య రమేష్ ను వారు అభినందించారు.

## బీర్లకోసం కత్తులతో దాడి

### స్థానికంగా కలకలం రేపిన హత్య

(మొదటి పేజీ తరువాయి)

తన దగ్గర ఉన్న బీర్లు ఇవ్వమని డిమాండ్ చేశారు. దీనితో సాయి బీర్లు ఇవ్వనని పట్టుపట్టడంతో యువకులు కత్తితో పొడిచారు. స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. హత్య విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ యువకుల గురించి ఆరా తీసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్యకు గల కారణాల గురించి పోలీసులు అనేక కోణాల్లో విచారణ జరుపుతున్నారు. అసలు బీర్ల కోసమే ఈ హత్య చేశారా.. లేక పాత గొడవలు ఏమైనా ఉన్నాయా.. అని దర్యాప్తు జరుపుతున్నారు. కాగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న నగరం కానీ రాజధానిలో క్రైమ్ రేట్ పెరగడం కలకలం రేపుతోంది. హత్యలు, ఆత్మహత్యలు, యాక్సిడెంట్లు నిత్యకృత్యంగా మారడం నగరవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఇక మద్యం కూడా నిండు ప్రాణాలను బలి తీసుకుంటుంది. కేవలం బీర్లు ఇవ్వలేదనే నెపంతో యువకుడిని పొట్టన బెట్టుకున్నారు. ఈ ఘటన బాధిత కుటుంబంలో పెను విషాదాన్ని మిగిల్చింది. పోస్టుమార్టం అనంతరం యువకుని మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.

## నేటి నుండి ప్రారంభించనున్న రైతు భరోసా యాత్ర



**హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్):** రాష్ట్రంలోని రైతుల పక్షాన భరోసా యాత్ర చేపట్టాలని టీపీసీసీ కిసాన్ సెల్ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లో రైతాంగ సమస్యలే ఎజెండాగా ఈనెల 19 నుంచి యాత్రను ప్రారంభించనుంది. ఆదిలాబాద్ లో ప్రారంభం కానున్న ఈ యాత్ర ఆగస్టు 2న నిజామాబాద్లో ముగియనుంది. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాట కార్యాచరణను రూపొందించటంతో పాటు ఆయా జిల్లాల రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందన్న దానిపై స్పష్టత ఇచ్చేందుకు గాను రైతు భరోసా యాత్ర'ను చేపడుతున్నట్టు టీపీసీసీ కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకెట అన్వేర్రెడ్డి సోమవారం వెల్లడించారు. కాగా టీపీసీసీ సోమవారం ఈ యాత్రకు సంబంధించిన షెడ్యూల్ను విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 19న సాయంత్రం ఆదిలాబాద్ లో యాత్ర ప్రారంభం కానుంది. 20న ఆసిఫాబాద్, మంచిర్యాల, 21న జగిత్యాల, సిరిసిల్ల, 22న సిద్దిపేట, జనగామ, 23న హనుమకొండ, వరంగల్, 24న పెద్దపల్లి, భూపాలపల్లి, 25వ తేదీన ములుగు, మహబూబాబాద్, 26న కొత్తగూడెం, ఖమ్మం, 27న సూర్యాపేట, యాదాద్రి, 28వ తేదీన రంగారెడ్డి, నాగర్కర్నూల్, 29న వనపర్తి, గదా ్వల, 30న మహబూబ్ నగర్, నారాయణపేట, 31న వికారాబాద్, సంగారెడ్డి, ఆగస్టు 1న మెదక్, కామారెడ్డిల మీదుగా ఆగస్టు 2వ తేదీన నిజామాబాద్ జిల్లాలో యాత్ర ముగించనున్నారు. కాగా, రైతు భరోసా యాత్ర ముగింపు సందర్భంగా నిజామాబాద్ లో భారీ సభ నిర్వహించాలని టీపీసీసీ కిసాన్సెల్ నేతలు యోచిస్తున్నారు.

## రేవంత్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నాడు..?

### కాంగ్రెస్‌ను బొందపెడితేనే రైతాంగం బాగుపడుతుంది

### ఆరోపణలు చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

**ఖమ్మం, జులై 18 (తీన్మార్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మొట్టమొదటగా చేసేది 24 గంటల విద్యుత్ కోత విధిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆరోపించారు. ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెం గ్రామంలో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఎకరం భూమిని తడిపేందుకు గంట, మూడెకరాలకు మూడు గంటల కరెంటు సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నాడన్నారు. రేవంత్ వ్యాఖ్యలు రైతులను హేళన చేసే విధంగా ఉన్నాయన్నారు. మూడు గంటల విద్యుత్ అంటూ అన్నదాతల జీవితాలను ఆగం చేసేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌ను బొందపెడితేనే రైతాంగం బాగుపడుతుందన్నారు. రైతులను కష్టపెట్టిన వారు బాగుపడినట్లు చరిత్రలోనే లేదన్నారు. దమ్ముంటే రైతులకు మూడు గంటల కరెంటు ప్రతిపాదనను మ్యానిఫెస్టోలో పెట్టి వచ్చే ఎన్నికల్లో ఓట్లడిగేందుకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర మేయర్ పునకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, వీ.వెంకటాయపాలెం సర్పంచ్ రావెళ్ల మాధవి, ఎంపీటీసీ యరగర్ల హనుమంతరావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తొలుపునూరి దానయ్య, బీఆర్ఎస్ నాయకులు కుతుంబాక నరేశ్, పగడాల నాగరాజు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు జారీ చేయనున్న డిజిటల్ కార్డులు

### రాష్ట్రంలో ఉన్న 3 డయాలసిస్ కేంద్రాలను కాస్త 103కు పెంచింది

### వెల్లడించిన వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు




**హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు ప్రభుత్వం డిజిటల్ కార్డులు అందిచబోతున్నది. ఆరోగ్యశ్రీ సేవల పరిమితిని సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రూ.2 లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచిన నేపథ్యంలో కొత్తగా కార్డులను జారీ చేయాలని నిర్ణయించినట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం మంత్రి హరీశ్ రావు ఆధ్వర్యంలో బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. త్వరలో ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను రూపొందించి, స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా జిల్లాల్లోని లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఇందుకు లబ్ధిదారుల ఈ-కేవైసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నిమ్స్ స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా ఆరోగ్యశ్రీ కేసుల మెడికల్ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ రోగులకు బయోమెట్రిక్ విధానంతో కొంత ఇబ్బంది ఎదురవుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, ఈ నేపథ్యంలో ఫేస్ రికగ్నిజేషన్ సాఫ్ట్‌వేర్ వినియోగానికి అనుమతి ఇచ్చారు. సమావేశంలో హెల్త్ సెక్రెటరీ రిజ్వీ, ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాచ్చి, సీఎం ఓఎస్డీ గంగాధర్, డీఎంఈ రమేశ్ రెడ్డి, డీపీహెచ్ శ్రీనివాస్ రావు, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తదితరులు పాల్గొన్నారు. మరింత పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించేందుకు ఈ విధానం తేవాలని బోర్డు నిర్ణయించింది. మరింత నాణ్యంగా డయాలసిస్ సేవలు అందించేందుకు ఆన్‌లైన్ పర్యవేక్షణ జరిపేలా ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించి, వినియోగించడానికి బోర్డు అనుమతి ఇచ్చింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో 3 డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం వాటి సంఖ్యను 103కు పెంచింది. ఫలితంగా డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నియోజకవర్గ కేంద్రంలోనే డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. కిడ్నీ బాధితులకు ఇవి వరంగా మారాయి. కరోనా సమయంలో రికార్డు స్థాయిలో 856 బ్లాక్ ఫంగస్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించి, ప్రజల ప్రాణాలు కాపాడిన కోఠి ఈఎన్టీ దవాఖానకు రూ.1.30 కోట్ల అదనపు ప్రోత్సాహకం ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది. మూగ, చెవిటి పిల్లలకు చికిత్స అందించి బాగుచేసే కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ప్రస్తుతం హైదరాబాద్‌లోని కోఠి ఈఎన్టీ దవాఖానలో ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్నది. ఇకపై ఈ తరహా సేవలను వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానలో కూడా అందుబాటులోకి తేవాలని కమిటీ నిర్ణయించింది.

## కరీంనగర్ హరితహారానికి అధికార యంత్రాంగం సర్వం సిద్ధం

**కరీంనగర్, జులై 18 (తీన్మార్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి అధికార యంత్రాంగం సర్వంసిద్ధం చేసింది. జిల్లాలో ఎనిమిది విడతల్లో లక్ష్యానికి మించి మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టింది. ప్రధానంగా జిల్లా కేంద్రమైన కరీంనగర్‌ను గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా మార్చేందుకు నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నారు. ఎనిమిది విడతల్లో చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో నగరంలో దాదాపు 15 లక్షలకుపైగా మొక్కలు నాటారు. వాటిలో 80 శాతానికి పైగా సంరక్షించారు.

### ప్రజల భాగస్వామ్యంతోనే..

తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమంలో ఐదు లక్షల పండ్లు, పూలు, ఔషధ మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని నగరపాలక సంస్థ నర్సరీల్లో ఆరు లక్షలకు పైగా మొక్కలను పెంచుతున్నారు. లక్ష్యానికి మించి ఈయేడు అదనంగా మరో లక్ష మొక్కలు నాటాలని నగరపాలక సంస్థ ఆమేరకు ఏర్పాట్లు చేస్తోంది. వర్షాకాలం ఆరంభమైనప్పటికీ వర్షాలు సమృద్ధిగా పడక పోవడంతో ఆగస్టు మొదటి వారం నుంచి నగరంలో హరితహారం కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. రెండేళ్లుగా వార్షిక బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కేటాయిస్తోంది. మూడో విడత సందర్భంగా కరీంనగర్‌లో 16 రోజుల్లోనే లక్ష మొక్కలను నాటి లక్ష్యాన్ని సాధించారు. ఈ నేపథ్యంలో హరితహారం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉంది. మున్సిపాలిటీల్లోని వీధుల్లో మొక్కలు నాటి వదిలేస్తున్నారు. కొత్త చట్టం ప్రకారం నాటిన మొక్కలను రక్షించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉంది.

## దేశంలో ఓటును వినియోగించుకోవడానికి, రాజకీయాల్లోకి రావడానికి మేధావులు యువత దూరం



నవ భారత్ నిర్మాణ్ సంఘ్ అధ్యక్షుడు ఎస్.ఆర్.ఆంజనేయులు

**హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్):** ప్రజాస్వామ్యానికి ఓటే పునాది. ప్రజాస్వామ్యానికి ఎన్నికల రోజును పండుగ అని చెప్పుకొనవచ్చు. నేడు మన దేశంలో ఓటును వినియోగించు కోవడానికి, రాజకీయాల్లోకి రావడానికి మేధావులు యువత దూరవున్నారని నవ భారత్ నిర్మాణ్ సంఘ్ అధ్యక్షుడు ఎస్.ఆర్ ఆంజనేయులు. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడును. ఓటును స్వేచ్ఛగా, నిర్భయంగా, అందజేస్తున్న డబ్బుకు, మధ్యానికి, ప్రలోభాలకు లొంగకుండా ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మేధావులు, విద్యావంతులు, ఓటుహక్కును యువత నమోదు చేపించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. మేధావులు, యువత ఓటు హక్కును నమోదు చేపించుకున్నప్పటికి తమ ఓటు హక్కు వినియోగించు కొనేందుకు మొగ్గుచూపడం చూపడంలేదని ఆయన వాపోయారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుకు ఎందుకు మేధావులు విద్యావంతులై యువత ఎందుకు దూరంగా ఉన్నారో ఎందుకు నిరాశ, నిస్పృహలతో ఉండిపోతున్నారో అర్థం కావడం లేదు. మేధావులు, యువత ఎందుకు రాజకీయం వైపు మొగ్గుచూపడం లేదు. ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకొని ప్రజాస్వామ్య బలోపేతానికి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. ప్రతి ఒక్కరు డాక్టర్ అంబేద్కర్ కలను నిజం చేయాలని మేధావులు, విద్యావంతులైన యువత ఓటు విలువ తెలుసుకొని రాజ్యాధికారం సాధించాలని అప్పుడే డాక్టర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని విలువ ఇచ్చినవారము అవుతామని న్యాయవాది ఎస్.ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు.